## నిమజ్జనం సజావుగా సాగాలి

కట్టుదిట్టమైన భారీ బందోబస్తు ఏర్పాట్లు
రాచకొండ సీపీ డి.ఎస్.చౌహాన్



పోలీస్ అధికారులకు సలహాలు సూచనలు తెలియజేస్తున్న కమిషనర్ చౌహాన్

తార్నాక, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : రాచకొండ పరిధిలోని గణేష్ నిమజ్జనానికి సంభందించి భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్.చౌహాన్ సోమవారం సాయంత్రం తార్నాకలోని ఐసీటీలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలతో సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమీషనర్ చౌహాన్ మాట్లాడుతూ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరుగాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని సూచించారు. సమిష్టిగా ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య రానివ్వవద్దన్నారు. నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల మార్గాల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక సిబ్బంది. విద్యుత్,రవాణా తధితర శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకోవాలని సూచించారు. సీసీటీవీల ద్వార నిమజ్జనం సాగే మార్గాలను, పరిస్థితులను ప్రతిక్షణం గమనిస్తూ ఉండాలన్నారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతి, ఎస్ఓటీ డీసీపీ గిరిధర్, ఎస్బీ డీసీపీ బాలస్వామి, డీసీపీ శ్రీనివాస్, ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, క్రైం డీసీపీ అరవింద్, అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీ, ఏసీపీ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించిన మంత్రి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : ఎల్బీనగర్ కామినేని చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న ఆక్సిజన్ పార్క్‌ను స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంధర్భంగా పార్క్‌లో అత్యంత అరుదైన మొక్కలను ఏర్పాటు చేశామని, ముఖ్యంగా ఈ మొక్కల వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, ఆక్సిజన్‌ను ఎక్కువగా విడుదల చేస్తాయని మంత్రికి వివరించారు.




# మళ్లీ వరుణ ప్రతాపం

రెండుగంటలపాటు దంచికొట్టిన వాన

రోడ్లన్నీ జలయం.. వాహనదారులకు తప్పని తిప్పలు



హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. భారీగా కురిసిన వర్షంతో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. సోమవారం మధ్యాహ్నం సుమారు 2గంటలపాటు కురిసిన వర్షానికి రోడ్లపై భారీగా వరదనీరు చేరింది. వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా కురిసిన వర్షానికి రహదారులన్నీ జలమయం కాగా.. డ్రైనేజీలఉుఎ పొంగి పొర్లాయి. ముఖ్యంగా ఖైరతాబాద్, లక్డీకాపూల్, పంజాగుట్ట, చిలకలగూడ, మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, తిరుమల గిరి, బేగంపేట్, ప్యాట్నీ, బోరబండ, అల్లాపూర్, మోతినగర్, ఎర్రగడ్డలో వర్షం పడింది. సనత్‌నగర్, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్ మధురానగర్, యూసఫ్‌గూడ, జూబ్లీహిల్స్, బంజా రాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, అబిడ్స్, బేగంబజార్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. దీంతో మోకాళ్ల లోతు నీళ్ల చేరడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి.. విద్యార్థులు, ఉద్యోగులు, వాహన దారులు తీవ్ర అవస్థలు పడ్డారు. కుండపోత వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయగా ప్రజలకు అధికారులు పలు సూచనలు చేశారు.



# హైదరాబాద్ వార్త

# కాంగ్రెస్‌లోకి ఉప్పల్ ఎమ్మెల్యే?

మైనంపల్లి బాటలో భేతి సుభాష్‌రెడ్డి

మంత్రి కెటిఆర్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే ఝలక్!

ఉప్పల్ భగాయత్ వద్ద మూసీపై బ్రిడ్జి శంకుస్థాపనకు వెళ్లని ఎమ్మెల్యే



హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : గ్రేటర్ పరిధిలో మరో సిట్టింగ్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పార్టీ ఏమైనా మారుతున్నారా? అని నగరవాసులు ఆరా తీస్తున్నారు. ఒక వేల పార్టీ మారితే ఆయన ఏ పార్టీలో చెరబోతున్నారు..అనే విషయం హాట్ టాఫిక్ మారింది. దీంతో నగరంలో ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. కాంగ్రెస్ నేతల్లో సుభాష్‌రెడ్డి ఎంట్రీ కాబోతున్నారనే ప్రచారంపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతారా? కాంప్రమైజ్ అయి బిఆర్ఎస్‌లోనే కొనసాగుతారా? అనే అంశం ఇటు బిఆర్ఎస్‌లోనే కాదు కాంగ్రెస్ పార్టీలోనూ చర్చనీయాంశంగా మారింది. గ్రేటర్‌లో సిట్టింగులకు అందరికీ సీట్లు ఇచ్చిన బిఆర్ఎస్ అధిష్టానం ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి మాత్రం టికెట్ నిరాకరించింది. ఆయనకు కాదని కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన బండారి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించింది. అయితే బండారి లక్ష్మారెడ్డికి కేటాయించినా సిట్టింగ్ ఎమ్మెల్యేను అధిష్టానం పిలిచి మాట్లాడకపోవడాన్ని సుభాష్‌రెడ్డి జీర్ణించుకోలేకపోతు న్నారు. ఏమి తప్పు చేశానని తనకు టికెట్ ఇవ్వలేదో చెప్పాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. పార్టీ తన అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు. పార్టీ నిర్ణయంపై గుర్రుగా ఉన్న ఆయన కొన్ని రోజులుగా ఇంటికే పరిమితమై.. ఇటీవల అడపాదడపా కొన్ని కార్యక్రమాలకు పరిమితం అవుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అలాగే బండారి లక్ష్మారెడ్డికి తనకు కూడా కొంతకాలంగా రాజకీయ పోరు నడుస్తోంది. దీనికి తోడూ కెసిఆర్ కూడా బండారి లక్ష్మారెడ్డికే టికెట్ కేటాయించడంతో సుభాష్‌రెడ్డి తీవ్ర నిరాశలో ఉన్నారు. నియోజకవర్గంలో బలహీనంగా ఉన్న పార్టీని అన్నీ వర్గాలకు చేరువయ్యేలా చేశానని పలువురి వద్ద ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి వాపోతున్నారు. నియోజకవర్గంలో ఇంత చేసిన పార్టీకి తనను దూరంగా పెడుతున్నారని అనుచరుల వద్దగర తన ఆవేదనను నవ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో తన రాజకీయ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు చేరువయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ మధ్య ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డిని కొంత మంది కాంగ్రెస్ నేతలు కూడా కలిసినట్లు విశ్వసనీయ సమాచారం. దీనికితోడు ఉప్పల్ నియోజకవర్గంపై మొదటి నుంచి కాంగ్రెస్‌కు మంచి పట్టుంది. తన అనుచరులు కూడా పార్టీ మారితేనే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యేకు సూచించినట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో మంచి దమ్మున్న లీడర్ పార్టీకి దూరమైతే ఈ నియోజకవర్గంలో పార్టీ బలహీన పడే అవకాశాలు ఉన్నాయని, గ్రేటర్‌పై కూడా ఈ ప్రభావం పడే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సోమవారం మంత్రి కెటిఆర్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఝలక్ ఇచ్చారు. ఉప్పల్ భగయత్‌లో మంత్రి కెటిఆర్ కార్యక్ర మానికి స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరు కాలేరు దీంతో ఈ విషయం చర్చానీ యాంశం అవుతోంది. కొంత కాలంగా బిఆర్ఎస్ అధిష్టానంపై ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. మంత్రి కెటిఆర్ ఉప్పల్ భగాయత్ వద్ద మూసీపై బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం శంకుస్థాపనం చేశారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందించిన ఎమ్మెల్యే సుభాష్‌రెడద్ది దూరంగా ఉన్నారు. మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి భండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పబ్లిక్ మీటింగ్‌కు మంత్రి కెసిఆర్ హాజరుకాకుండానే వెళ్లిపోయారు. టికెట్ ఇవ్వకపోవడంతోనే అధిష్టానంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

# కొత్త వారి కోసం పాత వారికి అన్యాయం చేయం: భట్టి

డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్‌ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నేతలు

మైనంపల్లి కాంగ్రెస్ తీర్థం నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న సమావేశం

ఇప్పటి వరకు సీట్లు కేటాయింపు జరగలేదన్న సీఎల్పీ నేత



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు మధుయాష్కీ, బట్టి, మల్లు రవి

అల్వాల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: మల్కాజిగిరి కాంగ్రెస్ రేసులో మొదటి వరుసలో ఉన్న డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ఇంటికి సోమవారం సీనియర్ నేతలు రావడం ప్రాధాన్యత సంచరించుకుంది. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్‌లో చేరనున్న నేపథ్యంలో పరిస్థితిపై వారు చర్చించారు. మల్కాజిగిరి టిక్కెట్‌ను ఎమ్మెల్యే డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నుంచి టిక్కెట్ విషయంలో నందికంటికి ఇప్పటి వరకు పోటీ లేకుండా ఉంది. గత అసెంబ్లీ ఎన్నికలులో ఓటమి పాలైనా నియోజకవర్గాన్ని వదలకుండా ప్రజలులోనే ఉంటున్నారు. బస్తీలు, కాలనీలులో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికలకు సమాయత్తం అయ్యారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ బాగా పుంజుకుందనే టాక్ ఉంది. రెండసారి పోటీకి నందికంటి సిద్ధమైన నేపథ్యంలో మైనంపల్లి ఆయనకు పోటీదారుడిగా తెరపైకి వచ్చారు. మల్కాజిగిరితో పాటుగా మెదక్ అసెంబ్లీ టిక్కెట్‌ను తనయుడు రోహిత్‌కు ఆయన అడుగుతున్నారు. ఎమ్మెల్యే డిమాండ్‌కు అధిష్ఠానం ఎలా స్పందిస్తుందో అన్న సందేహం ఉంది. ఏఐసిసితో సంప్రదింపులు తరువాతే మైనంపల్లి కాంగ్రెస్‌లోకి రావడానికి రంగం సిద్ధం చేసుకున్నారన్నది స్పష్టం. పది సంవత్సరాలుగా మల్కాజిగిరిలో పార్టీని ఒంటి చేతితో నందికంటి నడిపిస్తున్నారు. గత ఎన్నికలు సందర్భంగా మూడవ స్థానం వచ్చినా కాంగ్రెస్ వాదిగా పార్టీని అంటి పెట్టుకుని ఉన్నారు. ఆయన సేవలను కాదని మైనంపల్లికి టిక్కెట్ కేటాయిస్తే పరిస్థితి ఏమిటి అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది. ఇదిలా ఉండగా ఎమ్మెల్యేను పార్టీలోకి ఆహ్వానించడానికి వచ్చామని డిసిసి అధ్యక్షుడిగా ఆయన ఇంటికి రావాలని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మదుయాష్కీగౌడ్, విహెచ్ హనుమంతరావు, మల్లు రవి తదితరులు ఆయనను కోరారు. ఇందుకు నందికంటి తిరస్కరిండచం జరిగింది. బిసి నేతలకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్రంలో ఒక్క టిక్కెట్ కేటాయింపు ఇప్పటి వరకు జరగలేదని వారు స్పష్టం చేశారు.

**మల్కాజిగిరి నుంచి బరిలో ఉంటా: నందికంటి శ్రీధర్**

ఎన్ని అడ్డంకులు ఎదురైనా మల్కాజిగిరి నుంచి బరిలో ఉంటానని నందికంటి శ్రీధర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు టిక్కెట్ విషయంలో స్పష్టత లేదన్నారు. మైనంపల్లికి కేటాయించే అంశంలో పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. పార్టీని నమ్ముకుని సంవత్సరాలు కాలంగా ప్రజలులో ఉంటున్న తనకు పార్టీ అన్యాయం చేస్తుందని అనుకోవడం లేదని తెలిపారు. కుటుంబానికి ఒక్క టిక్కెట్ అనే ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అందరికి వర్తిస్తుందనేది గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. తమ నేతలు టిక్కెట్ విషయానికి సంబంధించి తనతో చర్చించలేదని తెలిపారు. మైనంపల్లిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని జిల్లా అధ్యక్షుడిగా వస్తే బావుంటుందని చెప్పారన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తిరస్కరించినట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



బోరబండలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నియోజక వర్గం శాసన సభ్యులు మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎపుడు ముందుంటుందని బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు.సోమవారం బోరబండలో డివిజన్ కోఆర్డినేటర్ విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బస్తీల కాలనీల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అర్హులైన ప్రతి పేదవాడికి ఈపథకాలు అందేలా నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను చూసి ఆకర్షితులై ఎంతో మంది బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బోరబండ డివిజన్‌లో ఎమ్ఐయమ్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ మున్నీర్ దాదాపు 200మందితో బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమం కోసం ఎన్ని నిధులైనా కేటాయించి అభివృద్ధికి పెద్దపీట వేయనున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణమోహన్, కోఆర్డినేటర్ విజయసింహారెడ్డి, షరీఫ్, బైక్ రమేష్, మహ్మద్ కలీమ్, యాదయ్య, ఆనంద్‌కుమార్, రాము, సరళ, డివిజన్ మహిళా కార్యదర్శి నాగమణి, వరలక్ష్మీ, సూర్యకళ, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి నిరంజన్ జ్యోతికి వినతిపత్రం అందజేస్తున్న ఎఫ్‌సిఐ తెలంగాణ కమిటీ సభ్యులు సత్యమూర్తి,రిజ్వాన్, తిరుపతి తదితరులు

## ఎఫ్‌సిఐ కార్యకలాపాలపై సమగ్ర నివేదిక అందజేసేందుకు చర్యలు

కేంద్ర మంత్రి నిరంజన్ జ్యోతి

అడ్డగుట్ట, సెప్టెంబర్25 ప్రభాతవార్త: ఎఫ్‌సిఐ కార్యకలాపాలపై ఎసమగ్ర నివేదిక రూపొందించాలని తెలంగాణ ఎఫ్‌సిఐ కమిటీ కేంద్ర ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఢిల్లీల్లో జరిగిన ఓ సమావేశంలో ఎఫ్‌సిఐ తెలంగాణ కమిటీ సభ్యులు సత్యమూర్తి, రిజ్వాన్, తిరుపతి, గౌతమ్, సీతారామారావ్‌లు కలిసి ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఎఫ్‌సిఐ కార్యకలాపాలను అంచనా వేయడానికి తెలంగాణ రాష్ట్రానికి రావాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తమకు అందజేసిన వినతిపత్రంపై సమగ్ర నివేదిక జరిపేందుకు ఓ కమిటీ వేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## టిఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దు చేయాలి



ముట్టడి చేస్తున్న బిఎస్పీ నాయకులు

నాంపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ టిఎస్‌పిఎస్‌సి బోర్డును వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద బిఎస్పీ కార్యకర్తలు బైఠాయించడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా పెద్దయెత్తున నిరసన నినాదాలు చేస్తున్న బిఎస్పీ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ముట్టడిలో పాల్గొని అరెస్టయిన వారిలో జిల్లా ఇన్‌చార్జి ఎ.అంజయ్య, అధ్యక్షుడు చాట్ల చిరంజీవి, చార్మినార్ అధ్యక్షుడు రామ్‌చరణ్‌దాస్, ఆర్.సునీల్, పి.శైలజ, ఎ.నాగరాజు, రమేష్, ప్రసన్నయాదవ్ తదితరులున్నారు.

# రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసాం : మంత్రి కెటిఆర్



మూసారాంబాగ్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్, చిత్రంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు బలాల, కాలేరు వెంకటేష్ తదితరులు

మలక్‌పేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేసామని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. రూ. 52 కోట్లతో నిర్మించనున్న మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ, ఈసా (ఉపనది)లపై రూ. 545 కోట్లతో 14 బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. 2020 సంవత్సరంలో వరదలు వచ్చినప్పుడు ఇక్కడ చాలా ఇబ్బందులు వచ్చాయని కరోనా కారణంగా కొన్ని పనులు చేపలేకపోయామని, ఇప్పటిడు వాటన్నింటిని పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 100 శాతం మురుగు నీటిని శుద్ధి చేయాలనే ఎస్‌టిపిలను నిర్మిస్తున్నామన్నారు. దుర్గంచెరువపై నిర్మించిన బ్రిడ్జికంటే మరింత అందమైన బ్రిడ్జిలను నిర్మిస్తామన్నారు. గోదావరి జలాలతో గండిపేట చెరువును నింపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యేలు అహ్మద్ బలాల, కాలేరు వెంకటేష్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మెతె శ్రీలతశోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు విజయ్‌కుమార్, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, పద్మవెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తీగల సునరితారెడ్డి, సింగిరెడ్డి స్వర్ణలతా రెడ్డి, పద్మావతి డిపిరెడ్డి, చైర్‌పర్సన్ అనితనాయక్, నాయకులు ఆజం అలీ, తీగల అజిత్‌రెడ్డి, నక్క అమరేందర్‌గౌడ్, చల్లూరి రఘునందన్‌రెడ్డి, గౌర శశిధర్, బట్టు దాసురావు తదితరులు పాల్గొన్నారు.

**మూసి పరిరక్షణకు ముందడుగు: మంత్రి కేటీఆర్**

ఎల్.బి.నగర్.. హైదరాబాద్‌కు మూసీ గొప్ప పేరు తెచ్చిన నదిగా ఉండేదని, గత ప్రభుత్వాలు పట్టించుకోక మూసి మురికికూపంగా మారిపోయిందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఫంతుళ్లగూడ వద్ద మూసీపై కొత్త బ్రిడ్జికి సోమవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూసీని పరిరక్షణ, సుందరీకరణకు కీలకమైన ముందడుగు పడిందన్నారు. 2వేల మిలియన్ లీటర్స్ ఫర్‌డే కెపాసిటీతో ఎస్టిపిల నిర్మాణం చేపడుతామన్నారు. మూసీ మీద ఒకేక్క రోజు 14 బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసుకుంటున్నామన్నారు. ఇక్కడ బ్రిడ్జి ఒకటే రూ.52 కోట్లతో 200 మీటర్ల పొడవు బ్రిడ్జి అందుబాటులోకి వస్తుందన్నారు. 450 సంవత్సరాల చరిత్ర ఉన్న మహానగరం హైదరాబాద్‌లో ఈసా, మూసా కలిపి ఏర్పడినదని, దీనిపై కట్టే బ్రిడ్జిలు అదే స్థాయిలో కట్టాలనీ సుందరమైన డిజైన్లు తెప్పించడం జరిగిందన్నారు. మంచిరేవుల నుంచి మొదలుపెడితే ఔటర్‌రింగ్‌రోడ్ పశ్చిమ వైపు నుంచి తూర్పు వరకు రూ.10వేల కోట్లు ఖర్చవుతుందని, 160 కిలోమీటర్ల ఓఆర్ఆర్ చుట్టు తిరగకుండా మధ్యలో మూసీనది మీదుగా వెళ్లే విధంగా బ్రిడ్జిలను నిర్మిస్తున్నామన్నారు. 9సంవత్సరాలలో మేము చేసిన పని అందరికీ కనబడుతుందని, జీవో 118లో ఉన్న చిన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయనంద్ గుప్తా, డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, రాష్ట్ర పర్యటకశాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు చెరుకు సంగీతప్రశాంత్‌గౌడ్, జిన్నారం విట్టల్‌రెడ్డి, నాయకులు లింగాల రాహుల్‌గౌడ్, అనంతల రాజారెడ్డి పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: మంత్రి తలసాని



మోండా మార్కెట్‌లో రూ.66 లక్షల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ ఆకులరూప తదితరులు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం మోండా మార్కెట్‌లోని బండిమెట్టులో రూ.66 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ కార్పొరేటర్ ఆకులరూపలతో కలిసి పనులు ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కండోజి బజార్‌లో విద్యుత్ తీగలు అస్తవ్యస్తంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవికిరణ్, డిసి.శంకర్, ఇంజనీర్లు సుదర్శన్, అంజనేయులు, రవిందర్, బిఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరిక్రిష్ణ, నాగులు, జయరాజ్, సత్య నారాయణ, మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి డిసిపి పూజలు



పూజల్లో పాల్గొన్న డిసిపి సాయి చైతన్య

చార్మినార్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జనతా సేవా దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో గణనాథుడికి డిసిపి సాయి చైతన్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాంతి సంక్షేమ సంఘం ప్రతినిధులు శ్రీ కిషన్ శర్మ, టిప్పుసోని, సంపత్ తోస్నివాల్, నర్సింగ్ గౌడ్, కాశీనాథ్, అనీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ నివాళ్లర్పించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



దీన్ దయాల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కేంద్రమంత్రి

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వరకు బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం అమీర్‌పేట గురు గోవింద్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పండిత్ దీన్ దయాల్ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి దీన్ దయాల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు బి.శ్యామ్ సుందర్‌గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో పాలొ న్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట కార్పొరేటర్ సరళ, బిజెపి సీనియర్ నాయకులు శ్రీశైలంగౌడ్, ఆకుల మహేష్, పవన్ కుమార్, క్రాంతి కుమార్ తదితరులు పాలొ న్నారు.



దుర్గంచెరువులో సోమవారం రాత్రి మ్యూజికల్ ఫౌంటైన్

## రోగుల ప్రాణాలకు కాపాడటంలో ఫార్మసీస్టలు ప్రముఖ పాత్ర పోషించాలి



వీరేశ్‌బాబును సత్కరిస్తున్న డాక్టర్లు

హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: రోగులకు సేవలు అందించడమే లక్ష్యంగా ఫార్మసీస్టలు పనిచేయాలని మలక్‌పేట ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యామ్ సూచించారు. రోగుల ప్రాణాలను కాపాడటంలో ఫార్మ సీస్టలు కూడా ప్రముఖ పాత్రను పోషించాలన్నారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్స వాన్ని పురస్కరించుకుని సోమవారం ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. ఆర్ఎంఓ డాక్టర్ మల్లికార్జునప్ప మాట్లాడుతూ మందుల నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తూ హాస్పటల్‌కు వచ్చే ప్రతి రోగికి మందులపై కౌన్సిలింగ్ ఇచ్చి వాటి డోస్ గురించి వివరిస్తున్న ఫార్మసీస్టల సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా వారు ఫార్మసీస్టలైన వీరేశ్‌బాబు, శాంతిలక్ష్మి, రమనేశ్వరి, మాధవి, వైష్ణవిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేతా పారమెడికల్, నర్సింగ్, ఆఫీస్ సిబ్బంది, మిని హబ్, సానిటరి, పేషెంట్ కేర్, సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీపూజకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు

సైఫాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: తెలంగాణ సైకాలజీస్ట్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో అసోసియేషన్ కోశాధికారి, ప్రముఖ సైకాల జీస్ట్ శ్రీపూజకు చోటు లభించింది. ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.సముద్రాల వేణుగోపాలా చారి, అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాంచందర్ తదితరులు సర్టిఫికేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్బంగా వేణుగోపాలా చారి సైకాలజీస్ట్‌గా శ్రీపూజ చేసిన సేవలను కొనియాడారు. శ్రీపూజ మాట్లాడుతూ సైకాలజీస్ట్‌గా రోగులు చేసిన సేవలకు గుర్తింపుగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కిందన్నారు.

## లోక్‌దళ్ కార్యాలయంలో దేవిలాల్ జయంతి

సైఫాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: మాజీ ఉప ప్రధాని, లోక్‌దళ్ వ్యవస్థాపకులు చౌదరి దేవిలాల్ జయంతి కార్యక్ర మం సోమవారం నాడిక్కడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్బంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షు డు పి.వెంకటరాజేశ్వర్‌రావు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన దేవిలాల్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా చేసిన సేవలను కొనియాడారు. రైతు బంధవుడిగా పేరుగడించారని ఆయన తెలిపారు

## బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత



రమేష్‌కు చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటకు చెందిన దూసకంటి కవిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రమాదానికి కారణమైన బస్సు యాజమాన్యంతో చర్చలు జరిపగా రూ,1లక్ష50వేలు నష్టప రిహారం చెల్లించేందుకు అంగీకరించారు. ఈమేరకు సోమ వారం ఆయన కార్యాలయంలో మృతురాలి భర్త రమేష్‌కు సంబంధిత చెక్కును అందజేశారు. ఈసందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ పేదప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నా రు. కార్యక్రమంలో కౌన్సిలర్ అనంతస్వామి, ఫాక్స్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు రంగయ్య, రమేష్, లక్ష్మణ్, నరసింహా, శ్రీహరి, అశోక్, శ్రీశైలం, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగుబస్తీలో రూ,10లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావసరాలకు దృష్టిలో పెట్టుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. రాబోయే రోజులోన్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో రుద్రఅశోక్, వెంకటేశ్వరస్వామి, వేణుయాదవ్, రషీద్, మక్సూద్‌అలీ, పాపయ్యగౌడ్, మల్లారెడ్డి, మెట్టు శ్రీను, యాదగిరి, వెంక టేష్, సుధీర్‌పటేల్, రవిగౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



6వ వార్డు బోయిన్‌పల్లిలో ప్రతిష్టించిన గణేశ్ మండపంలో పూజలు చేస్తున్న కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత



మణికొండలో ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్య పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, బషీర్, రవికాంత్, ధన్‌రాజ్, సత్యనారాయణ, దిలీప్, రమేష్, రఫీక్, నాగేష్, వేణు, లక్ష్మణ్, శ్రావణ్, కృష్ణ తదితరులు.

## తెలంగాణ రాష్ట్రం వచ్చాక అభివృద్ధి: ఎమ్మెల్యే మాధవరం.



ఓల్డ్‌బోయిన్ పల్లిలో అభివృద్ధి పనులకు శంఖు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట సెప్టెంబరు 25,ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్రం వచ్చాక అభివృద్ధి సాధ్యమైందని ప్రతి నియోజకవర్గంతో పాటు డివిజన్ల కూడా అభివృద్ధి చెందుతున్నాయని,కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమ వారం కూకట్‌పల్లి నియోజ కవర్గం పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లిలో కోటి 38ల క్షల రూపాయలతో వివిధ కాలనీలలో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసారు.భవానినగర్ ఆలయం వద్ద,కోయబస్తీ పోచమ్మ ఆలయం,దక్కల బస్తీ కమ్యూనిటీ హాలు ,అబ్రహార్ నగర్ కల్వర్ట్ దగ్గర,అంజయ్యనగర్ మాస్కువద్ద,కమ్యూనిట హాలు వద్ద ఎమ్మెల్యే మాధవరం స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తో కల్సి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సిం హయాదవ్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్,బల్వంత్‌రెడ్డి,కర్రి జంగయ్య,మక్కల నర్సింగరావు,సయ్యద్ ఇజాజ్,హరినాధ్,లలిత మట్టి శ్రీనివాస్ గురు యాదగిరి జహంగీర్, మల్లేష్ యాదవ్,ఖదీర్ జెకె సాధిక్ శ్రీనివాసరెడ్డి శశికళరోజా,కృష్ణారెడ్డి బాలరాజ్, చందుయాదవ్,పోచయ్య,అశోక్ సంతోషి వాణి సునంద,కమల శివ గణేష్ పాల్గొన్నారు. ఫొటోరైటప్: నిరసన తెలుపుతున్న టీడీపీ నేతలు

## రాజకీయ కుట్రలో భాగమే చంద్రబాబునాయుడి అరెస్ట్

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



నిరసన తెలుపుతున్న టీడీపీ నేతలు

ధర్నాచౌక్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయ టం కేవలం రాజకీయ కుట్రలో భాగమేనని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. సోమవారం చంద్రబాబు నాయుడి అరెస్టను ఖండిస్తూ టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ లోయర్‌ట్యాంక్‌బండ్‌పైనున్న కట్టమైసమ్మ దేవాలయం వద్ద నూటొక్క కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ చంద్రబాబునాయుడి అరెస్టను యావత్ భారతదేశం వ్యతిరేకిస్తోందని అన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా క్షేత్రంలోకి వచ్చి, ప్రజల కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, లీగల్‌సెల్ అధ్యక్షులు పరశురాం, జి.యాద గిరిరావు, శ్రీనివాస్‌గౌడ్, గౌరీ శంకర్‌యాదవ్, సాయికుమార్, రాజు పాల్గొన్నారు.

## నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్**



పూజలు నిర్వహిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: గణపతి నవరాత్రోత్సవాలు ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్ కోరారు. మత సామరస్యానికి ప్రతీకగా ఇటువంటి ఉత్సవాలు నిలుస్తాయని అన్నారు. సోమవారం అశోక్‌నగర్‌లోని స్థానిక అశోక్‌నగర్ యూత్ అసోసియేషన్ అధినేత డి.రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద కార్పొరేటర్ పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఏ.నర్సింగరావు,కె.ప్రణీత్, కిరణ్‌సాయి, ఎస్.సాయి నాథ్, పి.సుజిత్ ఎ.వినయ్, పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు. అన్ని విఘ్నాలు తొలగి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## వినాయక నిమర్జనం ప్రశాంతంగా జరుపుకుందాం

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: వినాయక చవితి ఉత్సవాలను, నిమర్జనాన్ని ప్రశాం తంగా జరుపుకుందామని ముషీరా బాద్ ఎమ్మెల్యే ముఠా గోపా ల్ పిలుపునిచ్చారు. సోమవారం ముషీరాబాద్‌లోని ఫ్రెండ్స్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని ఆయన సందర్శించి, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ కాలనీ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూస పాండు, విగ్నేష్, మనీ, అఖిల్, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్ ప్రసాద్, పూస గోరఖ్నాథ్, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో అన్ని పండుగలకు ప్రాధాన్యత ఇచ్చిన సిఎం కెసిఆర్‌దే**

**బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి**

**చిక్కడపల్లి..** గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా గాంధీనగర్, రామ్‌నగర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను బిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీని వాస్‌రెడ్డి సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాకారంలో వెంకటేశ్వర రావు, అంజిరెడ్డి, గాంధీనగర్‌లోని బాకారంలో తలారి దినకరన్ బృందం ఏర్పాటు చేసిన మహాగణపతి అభిషేకం కార్యక్రమంలో విఎస్ఆర్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు సిరిగిరి శ్యామ్, నేతా శ్రీనివాస్, కార్తీక్‌యాదవ్, సత్యనారాయణ, వెంకటేష్, సాయి రాజేష్, దీపు, అమిత్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి

**టిడిపి జాతీయ కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్**

**చిక్కడపల్లి..** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ తలారి శ్రీకాంత్ ముదిరాజ్ గణేష్ ఉత్సవాల సందర్భంగా రామ్‌నగర్‌లోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామ్‌నగర్‌లోని త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాన్ని దర్శించారు. గణనాధుడి ఆశీర్వాదంతో సర్వ విఘ్నాలుతొలగి ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం నరేశ్ ముదిరాజ్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు అశోక్, శ్రీకాంత్, నవీన్, తలారి వినోద్ ముదిరాజ్, వాసు, రిషి, పవన్, పలారం బండి మధుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి ఉత్సవాలు



గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : అమీర్‌పేటలోని బల్కంపేట శ్రీ గణేష్ టెంపుల్ నీమ్‌కార్ నగర్ నిర్వాహకులు నిమ్ కార్ అనిల్ కొత్తపల్లి శివుడు ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘ నంగా జరిగియి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ నిమ్‌కార్ అనిల్, కొత్తపల్లి శివుడికి బస్తీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అంకమ్మ బస్తీలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ముత్యాల హనుమంతరావు, జనరల్ సెక్రటరీ సంతోష్ మణికుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూతురు నరసింహా, పోతురాజు కుమార్, వనం శ్రీనివాస్, ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్, సుమిత్‌సింగ్, సందీప్, పవన్, శ్రీలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి



మంత్రి కేటీఆర్‌ను కలిసి సమస్యలు తెలియజేస్తున్న సాయిజన్ శేఖర్

నాచారం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: నాచారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శాంతిసాయిజన్ శేఖర్ ఉప్పల్‌లో జరిగిన వివిధ అభివృద్ధి పనుల ప్రాంబోత్సవానికి వచ్చిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసి వారిలో ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి పూజ



వెంకటగిరి యూత్ అసోసియేషన్ గణేశుని పూజల్లో పాల్గొన్న జూబ్లిహిల్స్ నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ లంకల దీపక్ రెడ్డి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా యూసుఫ్‌గూడ వెంకటగిరి యూత్ అసోసియేషన్ గణేష్ మండపం వద్ద నిర్వహిం చిన పూజ కార్యక్రమాలలో లంకల దీపక్‌రెడ్డి కుంభాల గంగ రాజు, బంగారు ప్రశాంతులు పాల్గొని పూజలు నిర్వహిం చారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్ర మం జరిగింది. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షు లు పులిరామ్, చైర్మన్ జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బడుగు సతీష్, కమిటి సభ్యులు రవికుమార్ గౌడ్, రాజేందర్ గుప్త, శ్రీనువాస్, నాగార్జున, సర్వేశ్వర్, స్వప్న, హారిని, కవిత, భవాని పాల్గొన్నారు.

## స్నేహిత హిల్స్‌లో మౌలిక వసతులు కల్పించాలి



బండ్లగూడ జాగీర్‌లోని స్నేహితహిల్స్‌లో మౌలిక వసతులు కల్పించాలని కమీషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

నార్సింగి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధి లోని స్నేహితాహిల్స్ కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ కమీషనర్ శరత్‌చంద్రకు స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్బంగా కాలనీ అసోసి యేషన్ ప్రతినిధులు మోహ న్‌రెడ్డి, తిరుపతయ్యగౌడ్‌లు మాట్లాడుతూ మా కాలనీ ఏర్పడి దశాబ్దకాలం పూర్తవుతున్నా ఇంకా మౌళిక వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మట్టిరోడ్లు ఉండడం వలన వర్షాలకు బురదమయంగా మారాయని, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే ఈ బురదలోనే వెళ్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్కూల్ బస్‌లు సైతం రోడ్లు సరిగ్గా లేక మేయిన్ రోడ్డు వద్దనే ఆగిపోతున్నాయన్నారు. రోడ్లు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, మంచినీటి పైప్‌లైన్ పనులు చేయించాలని కమీషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరామని తెలిపారు. వినతిపత్రంను చదివిన కమీషనర్ శరత్‌చంద్ర స్పందిస్తూ కాలనీలో పర్యటించి, సమ్యలు పరిశీలించిన తరువాత ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరిస్తామని హా మీనిచ్చారు. కమీషనర్ స్పందన పట్ల కాలనీ వాసులు సంతోషంను వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీ వాసులు భాస్కర్‌రెడ్డి, జయరామయ్య, రవీందర్‌రెడ్డి, దాస్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్తీలలో ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం



లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : పేదలకు మెరుగైనా వైద్య సేవలు అందించేందుకు గాను బస్తీలలో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహిం చడం అభినందనీయమని నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసు ద్దీన్ అన్నారు. సోమవారం వివేకానంద నగర్‌లోని రోడ్డు నెం.1లో బాల గణేష్ ఉత్సవ కమిటి బంజార హిల్స్ లైన్స్‌క్లబ్ అధ్యక్షులు కెల్లా వెంకటరావు, సుబ్బారావు, నాగరాజరావు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో దాదాపు 2వందల మంది వరకు ఉచితంగా వైద్య పరిక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమయిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో రోనంకి జగన్నాధం, నాగుల సత్యం, ఆదినారాయణ, కృష్ణమూర్తి, మోహన్, కాసుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# 52 కోట్లతో ముసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

**ఈసిపై 545 కోట్లతో 14 బ్రిడ్జిలకు శంకుస్థాపన: మంత్రి కెటిఆర్ ప్రకటన**

హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: జంటనగరాల మధ్య కేంద్రమైన అంబర్‌పేట నియోజకవర్గంలోని ముసారంబాగ్ వద్దగల మూసి నదిపై పాత బ్రిడ్జి స్థానంలో 52 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర మంత్రులు మహమూద్‌ఆలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున పీఠ వేస్తున్నారని ఇందుకు కొత్త దిశ, దశ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. మూసి, ఈసిపై 545 కోట్లతో 14 బ్రిడ్జిలకు శంకుస్దాపన చేసుకుంటున్నామన్నారు. వీటి ద్వారా హైదరాబాద్‌లో ఒక అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించాలన్నారు. అంతేకాకుండా త్వరలో 5 వేల కోట్లతో రెండోవ దశ ఎస్ఎన్డీపి పనులు చేపడతామని కెటిఆర్ తెలిపారు. కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ ముసారాంబాగ్ హైలేవల్ బ్రిడ్డి నిర్మాణపు పనులు ప్రారంభమైనందుకు సంతోషంగా ఉందన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో గత కోన్నేండ్లుగా అపరిష్కృ తంగా ఉన్న సమస్య పరిష్కారం అవుతున్నందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అధిక వర్షాలు కురవడం ద్వారా హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌ల నుంచి మూసిలోకి భారీగా నీటిని విడుదల చేసిన సందర్భాల్లో ముసారాంబాగ్ వంతెనపై వరద నీరు ప్రవహించడంవల్ల ప్రజలకు కొన్ని రోజుల పాటు రవాణ సమస్యలు ఎదురైనాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్పొరేటర్లు విజయ్‌కుమార్ గౌడ్, పద్మా వెంకట్‌రెడ్డి, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

**బీసీ కుల సంఘాల ఐక్యవేదిక డిమాండ్**



బీసీ కుల సంఘాల ఐక్యవేదిక సమావేశం

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : చట్టసభల్లో జనాభాలో 50శాతం ఉన్న బీసీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తీర్మానించింది. మహిళలకు 33శాతం రిజర్వేషన్‌లను కల్పించినందుకు ప్రభుత్వ నిర్ణయాన్ని ఐక్యవేదిక స్వాగతించింది. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు కాటం నరసింహా యాదవ్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. పెండింగ్‌లో ఉన్న 30శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లును కేవలం మూడు రోజుల్లోనే ఉభయ సభల్లో ఆమోదింప చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఐక్యవేదిక ధన్యవాదాలు తెలియజేసింది. ఓబీసి మహిళలను విస్మరిస్తే మహిళా రిజర్వేషన్లకు సార్ధకత ఉండదని సమావేశం అభిప్రాయపడింది.

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం

**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య**

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యలపై నింతరం పోరాటం చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పేర్కొన్నారు. సూరారంలోని బాబుజగ్జీవన్‌రామ్ అంబేద్కర్ భవనంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ద్వితీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఫెడరేషన్ బలంగా ఉందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, వైద్యసదుపాయం, మెరుగైన వేతన సవరణల కోసం ఫేడరేషన్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం, జాతీయ కౌన్సిల్ సభ్యులు రామారావు, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కల్యాణ్‌చక్రవర్తి, జర్నలిస్టులుపాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం..** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షులుగా రమేష్, మంజుల, నర్సింగరావు, జ్యోతి వెంకట్, ప్రధాన కార్యదర్శిగా శంకర్, సంస్థాగత కార్యదర్శిగా శివ, కార్యదర్శులుగా అంజీగౌడ్, రాజేశ్వర్, దీపక్, బాల్‌రాజ్, మోహన్, కోశాధికారిగా గోవిందరావు, ప్రచార కార్యదర్శింగా సంజీవ్‌కుమార్, సలహాదారులుగా జగదీష్‌గుప్తా, డప్పు రామస్వామిలతో పాటు మరో పదమందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు నూతన కార్యవర్గం సభ్యులకు జాతీయ, రాష్ట్ర కార్యవర్గం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం : కార్పొరేటర్ తారచంద్రారెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ తారచంద్రారెడ్డి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: జీడిమెట్ల డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కార్పొరేటర్ చెరుకుపల్లి తారచంద్రారెడ్డి పేర్కొన్నారు. డివిజనర్ పరిధి శ్రీకృష్ణనగర్‌లో రూ,40లక్షలు, బ్యాంక్‌కాలనీలో రూ,33.70లక్షలు, హెచ్ఎఎల్‌రాఘవేంద్రకాలనీలో రూ,15.30లక్షలు, ఏరోనాటికల్‌కాలనీరోడ్-2లో రూ,15లక్షలు, జీడిమెట్ల గ్రామం గాంధీ విగ్రహం వద్ద రూ,18.30లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్బడ్రైనేజీ పనులకు సోమవారం ఆమె శంకుస్థాపనలు చేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో భాజపా మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సంహారెడ్డి, వివిధ కాలనీల అధ్యక్షులు సంపత్‌గౌడ్, కనకయ్య, సుధాకర్‌గౌడ్, నాగేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి హన్మంతు, బీరప్ప, బాలప్ప, రాజారెడ్డి, ఝాన్సీ, శ్రీదేవి, వాణి, వనజ, పద్మావతి, మూర్తి, సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలు

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : అమీర్‌పేట డివిజన్ బిజెఆర్ నగర్ అధ్యక్షులు అనిల్ కుమార్ బస్తీ సభ్యులు కలిసి ఏర్పాటు చేసిన గణనాథుడిని సోమవారం బల్కంపటే ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు ముచ్చర్ల ఆంజనే యులు పూజలు నిర్వహించారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

టెండర్ ప్రకటన,నిట్ నం: 13/E/HD/UPL/GHMC/2023-24 తేది: 23.09.2023

పనిపేరు: GHMC, LB నగర్‌జోన్, ఉప్పల్ సర్కిల్-2లో వార్డ్ నం.10లో 2023 సంవత్సరానికి గణేశ్ ఉత్సవ ఊరేగింపుకు CC/BT యొక్క కట్టింగ్స్, గుంతలు, ప్యాచ్ నింపడం పనులు చేయు (SC కమ్యూనిటీకి చెందిన వ్యక్తులు, సంస్థలకు రిజర్వ్ చేయబడినది) అదే LB నగర్ జోన్ ఉప్పల్ సర్కిల్-2లో హాబ్సిగూడ వార్డ్ నం.8లో 2023 సంవత్సరానికి గణేశ్ ఊరేగింపులకు CC/BT లపై కట్టింగ్స్, గుంతలు, ప్యాచ్‌లు నింపడం పనులు 4 పనులకు. అంచనా మొత్తం : రూ.10.75 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 25.09.2023 ఉ.11.00గం. అధికారి పేరు, చిరునామా: శ్రీ ఎల్.నాగేందర్ EE ఉప్పల్ డివిజన్ నం.2, GHMC. తదుపరి వివరాలకు http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-2, GHMC.

DIPR.No.7210-PP/CL/Advt/1/2023-24 తేది: 25.09.2023


## కంటోన్మెంట్ లో లాస్య నందిత తరుపున ఇంటింటి ప్రచారం

బేగంపేట సెప్టెంబరు 25,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం లో త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దివంగత సాయన్న కుమార్తె లాస్య నందిత కు ఓట్లేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ సోమవారం బోయిన్‌పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు 2లోని అన్నానగర్ మైసమ్మ ఆలయం వీధి,పెద్ద రోడ్డు లైన్లలో బీఆర్ఎస్ నేతలు లాస్య నందితకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఇంటిం టికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టారు. దివంగత సాయన్న సేవలను గుర్తుంచుకుని వారి కుమార్తె లాస్య నందితను గెలిపించాలని టీఎన్ శ్రీనివాస్ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ ప్రశిడెంట్ కుమార్ ముది రాజ్, నర్సింహా, కృష్ణ,శ్రీను,ప్రవీణ్,పులి శ్రీకాంత్‌రెడ్డి,రంజిత్ పాల్గొన్నారు.


BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL - I
III FLOOR, TRIVENI COMPLEX (PALACE HEIGHTS), ABIDS AT HYDERABAD
O.A.NO. 101 of 2023

**Indian Bank,** represented by Its Authorized Officer cum Asst.General Manager, Narayanaguda Branch, Hyderabad. ...Applicant

AND

**M/s. Akshaya Enterprises** represented by its Propietor Mrs.R.Sreema, wife of R.Gopal, Major, H.No.9-3-663/641/1, Rezimental Bazar, Near Santoshimata Temple, HYDERABAD- 500025 HYDERABAD-500007 ...Defendant

SUBSTITUTE SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas O.A.No.101/2023 was listed before Honourable Presiding Officer on 08.09.2023.
Whereas this Honourable Tribunal was pleased to issue summons/notice on the said application under section 19 (4) of Act. (OA) filed against you for recovery of debts of **Rs.44,93,161/-** (Rupees Forty Four Lakhs Ninety Three Thousand One Hundred and Sixty One only) In accordance with sub-section (4) of Section 19 of the Act, You the defendants are directed as under
I) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted
II) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No.3(A) of the original application.
III) You are retained from delaying with dispossessing of secured assets or such other properties disclosed under serial No.3(A) of the original application, pending disposal of the application for attachment of properties
IV) You shall not transfer by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest is created and or other assets and properties, speficed in serial number 3A of the original application without prior approval of the tribunal.
V) You shall liable account for the sale of proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account, maintained with bank or financial institutions holding security interested, over such assets. You are directed to file written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer on 27.10.2023 at 11 am failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date:
Signature of the Authorized Officer to issue summons

**Sd/- B. PRABHAKAR RAO, Advocate**
Resi. Plot No.160, Mythri Nilayam, Near Sai Baba Temple, Kalyan Nagar Phase-III, Near Mothi Nagar, Hyderabad-500018., **Cell: 9989492907**
**E-mail: prabhakarbpr60@gmail.com**

# కోట్ల విలువచేసే పార్కు స్థలం కబ్జా

## మొద్దు నిద్రలో టౌన్‌ప్లానింగ్ అధికారులు

## స్థలాన్ని కాపాడాలని కార్పొరేటర్ వినతి



అధికారికి వినతి పత్రం అందజేస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** జాతీయ రహదారి పక్కన కోట్ల రూపాయల విలువచేసే పార్కుస్థలం కబ్జాకు గురవుతుంటే టౌన్‌ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరొత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడ్డి అన్నారం డివిజన్ కమలానగర్‌కాలనీలోని పార్కు స్థలాన్ని కాపాడాలని కోరుతూ గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసులు జోనల్ కమిషనర్ కార్యాలయంలోని అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. కమలానగర్‌లోని పార్కు స్థలాన్ని కాపాడి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ విజ్ఞప్తిచేశారు. అధికారుల నిర్లక్ష్యంవల్లే పార్కు స్థలం కబ్జా అవుతుందని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే కోట్ల రూపాయల విలువ చేసే స్థలం కబ్జా అవుతుందన్నారు. పార్కు చుట్టుపక్కల అక్రమ నిర్మాణాలను కూడా ఆపాలని ఫిర్యాదు చేశారు. 29 వేల గజాల స్థలం కేవలం వెయ్యి గజాలకు చేరుకుందన్నారు. మిగతా స్థలం కబ్జాకు గురైందన్నారు. అక్కడ పార్కు ఉన్న విషయం కూడా చాలామందికి తెలియదని, ఆ స్థలంలో రాత్రి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేరన్నారు. జోనల్ కమిషనర్ స్థలాన్ని సర్వే చేయించి పార్కుస్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాజేష్, గిరి, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణ, వెంకటేష్, ప్రభాకర్‌చారి పాల్గొన్నారు.

# ఉత్సవాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను సన్మానిస్తున్న లక్ష్మీనారాయణ, లక్ష్మణ్ తదితరులు



పూజలు నిర్వహిస్తున్న డిఐజి శ్రీనివాస్, చెకొలేకర్ తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** ఉత్సవాలను సాంప్రదాయాలకు ప్రతిరూపాలు అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూసారాంబాగ్‌లో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద ఎమ్మెల్యే విచ్చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమంకోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఊరె లక్ష్మణ్‌లు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పొద్దుటూరి ప్రవీణ్, సభ్యులు పాల మధుసూదన్, రాముని రామనాథం, నరేష్‌కుమార్‌గోయల్, అమెటి శ్రీనివాస్, పద్మల శంకర్, మోత్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**చెకొలేకర్ ఆధ్వర్యంలో...** సలీంనగర్ సంక్షేమసంఘం నిర్వాహకులు, మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెకొలేకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి డిఐజి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెకొలేకర్, డిఐజి శ్రీనివాస్, మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదిలాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేయాలి: కార్పొరేటర్ జంగం శ్వేత



బాక్స్‌డ్రెయిన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో చేపడుతున్న బాక్స్‌డ్రెయిన్ పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాక్స్‌డ్రెయిన్ పనులు ఆలస్యం కావడం వల్ల స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని, త్వరగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఇ కార్తీక్, ఎఇ రోహిణి, భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, డివిజన్ బిజెపి అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి కృప ప్రజలందరిపై ఉండాలి : సత్తయ్య



గణనాథులకు పూజలు నిర్వహిస్తున్న కొత్తకుర్మ సత్తయ్య తదితరులు

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏవినగర్‌లోని వినాయక మండపాల వద్ద డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడు అందరినీ చల్లగా చూసి ప్రతిఒక్కరూ ఐకమత్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి కార్తీక్, ధనరాజ్, మేతరి శంకర్, ఆర్ల కృష్ణ భక్తులు పాల్గొన్నారు.

**ఇంద్రమ్మ కాలనీలో...** కమ్మగూడ 22వ వార్డు ఇంద్రమ్మ కాలనీలో కాలనీ అధ్యక్షుడు హనుమంత్‌గౌడ్, రాజునాయక్, వేముల శంకర్, శేఖర్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన హోమంలో వారు పాల్గొని పూజలు నిర్వహించారు.

# మహేశ్వరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరూ ఖరారు కాలేదు: ఆశావహులు



అభ్యర్థి ఖరారైనట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్న మహేశ్వరం ఆశావహులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఇప్పటివరకు ఎవరూ ఖరారు కాలేదని ఈ నియోజకవర్గం నుండి పార్టీ తరపున టిక్కెట్‌ను ఆశిస్తున్న ఆశావహులు స్పష్టం చేశారు. గత కొన్ని రోజులనుండి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఫలానా వారిని అధిష్టానం ఎంపిక చేసినట్లు సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో జరుగుతున్న ప్రచారాన్ని వారు ముక్తకంఠంతో ఖండించారు. ఈ నియోజకవర్గం నుండి పార్టీ తరపున పోటీ చేయాలని భావిస్తూ టిక్కెట్ రేసులో ఉన్న డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, కొత్త మనోహర్‌రెడ్డిలు మంద మల్లమ్మ చౌరస్తాలోనున్న రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితాను ఇంకా అధిష్టాన వర్గం ప్రకటించలేదని వెల్లడించారు. నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను అయోమయం చేసి నిరుత్సాహపరిచే విధంగా ఫలానావ్యక్తే అభ్యర్థిగా ఖరారయ్యారని ప్రచారం చేసుకోవడం సమంజసంగా లేదని వారన్నారు. ఈ సమావేశంలో సామిడి గోపాల్‌రెడ్డి, పున్న గణేష్, కాకి ఈశ్వర్, చిక్కుళ్ళ శివప్రసాద్, నల్లెంకి ధన్‌రాజ్, అహ్మద్ బామ్, నిమ్మల వెంకటేశ్‌గౌడ్, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, సిద్దాల శ్రీశైలం, సురేందర్ రెడ్డి, ఆల శ్రీనివాస్‌రెడ్డి, కీసర యాదిరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మంత్రి హరీష్‌రావుకి వినతి పత్రం అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి హరీష్‌రావుకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళితోకలిసి ఉప్పల సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో ఎంతో మంది నిరుపేదలున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా అందుకు స్పందించిన మంత్రి త్వరలో సిఎం కెసిఆర్‌తో చర్చించి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీనిచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు పబ్బా చంద్రశేఖర్, కొడిప్యాక నారాయణ, కటకం శ్రీనివాస్, కట్టా రవి, వి.శ్రీనివాస్, అయిత నాగరాజు, ఉప్పల మెట్టయ్య, సత్యనారాయణ, గోలి సంతోష్, సిద్ది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గణనాధులకు మర్రి రాజశేఖర్‌రెడ్డి పూజలు



వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి..

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్, నేరేడ్‌మెట్, మౌలాలి, యాప్రాల్ తదతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాధుల మండపాలను మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం నియోజకవర్గఅభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో బి.ఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గణనాథుడికి కాంగ్రెస్ నేతల పూజలు

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీ, టెలిఫోన్‌కాలనీలలో ఏర్పాటుచేసిన గణనాథులను టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్‌నేత పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బండి మధు, నల్లెంకి ధనరాజుగౌడ్, తలాటి రమేష్‌నేత, గట్ల రవీంద్ర, ఎన్ఎస్‌యుఐ శివ, బొక్క భూపాల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, సురేష్, పెద్దవూర సైదులు పాల్గొన్నారు.

# మాల మహానాడు అధ్యక్షుడిగా సంతోష్

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన చవతి సంతోష్ నియామకమయ్యారు. ఈ మేరకు జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు జి.చెన్నయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జాతి ఐక్యత కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : రాగిడి లక్ష్మారెడ్డి

**రామంతాపూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప్పల్ కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు రామంతాపూర్ డివిజన్ కెసిఆర్‌నగర్‌కు చెందిన పలువురు యువకులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎ.ండి.రఫీక్, కాలేరు జైనవీన్, వినోద్, సంజయ్‌జైన్, వంజరి సంతోష్, గణేష్‌నాయక్, సందీప్, సాల్మన్‌బాబు, సాయిబాబా, షేక్ జహంగీర్, కరిపె మల్లికార్జున్, జి.రాజు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**వినాయక మండపాల పూజలు...** ఉప్పల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని వినాయక మండపాల వద్ద రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు.

# చిలుకానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీత పూజలు

**ఉప్పల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ పూజలు నిర్వహించారు. కల్యాణపురి, రాఘవేంద్రనగర్, సీతారామకాలనీ, బాలాజీ ఎన్‌క్లేవ్, సాయిరాంనగర్, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఆమె పూజలు నిర్వహించారు. బాలాజీ ఎన్‌క్లేవ్‌లో పివిఆర్ గ్రాపిక్ అధినేత పి.వెంకటరమణ కుమారులు లడ్డూ దక్కించుకున్నారు. కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, ఉప్పల్ కాలనీల కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి,బాలాజీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు ఓంకార్‌సింగ్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరన్, ప్రవీణ్‌రావు, పి.వి.రమణ, శశికుమార్, జగదీశ్వర్‌రెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని మంత్రి కేటిఆర్‌కు కార్పొరేటర్ గీతాప్రవీణ్ వినతి



మంత్రి కేటిఆర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని చిలుకానగ్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సోమవారం రాష్ట్ర మంత్రి కేటిఆర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద నిత్యం అనేక మంది విద్యార్థులు, ఉద్యోగులు బస్సుల కోసం రోడ్డు దాటాల్సి వస్తుందని, ఇదే క్రమంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పాదచారులకు అనుకూలంగా ఉండే విధంగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. దీనిపై మంత్రి కేటిఆర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపడానికి శాయశక్తులా కృషి : మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లో రూ.5.92 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఆమె మేయర్ ముడావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ వాణిరెడ్డి, డిఇఇ గోపినాథ్, ఎఇఇ శ్రీనివాసులు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా సిసి, బిటి రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, రోడ్ల విస్తరణ పనులు, కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల సహకారంతో నియోజకవర్గంలోని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. అనంతరం మీర్‌పేట్ మంత్రాల చెరువు సమీపంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘ భవనం, ఎరుకల సేవా సంఘం భవనం, సీనియర్ సిటిజన్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి కట్ట పొడువునా గీత వృత్తిదారుల కోసం తాటి, ఈత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి ఫ్లోర్‌లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే వారికే టికెట్‌ను కేటాయించాలి

## మంత్రి మల్లారెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదు

**మల్కాజిగిరి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ఐదేళ్లుగా బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి నియోజకవర్గంలో ఏ రోజు కూడా పర్యటించిన సందర్భాలు లేవని, తాను ఎంపీగా పోటీ చేసిన సమయంలో తిరిగాడే తప్ప అప్పటినుండి ఇప్పటివరకు ఇక్కడ అడుగుపెట్టిందే లేదని, ఇక్కడ ప్రజల కష్టాలను పట్టించుకోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. అలాంటి వ్యక్తి నేడు మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారని, ఇలాంటి వారిని ప్రజలు ఎలా గుర్తిస్తారని స్థానికులు చర్చించుకుంటున్నారు. కార్మిక శాఖమంత్రిగా పని చేస్తున్న మంత్రి మల్లారెడ్డి కేవలం మేడ్చల్ నియోజకవర్గానికే మంత్రిగా వ్యవహరిస్తున్నారని ఏ రోజు కూడా మల్కాజిగిరి వచ్చిన సందర్భాలు లేవని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో ఎంపీగా పని చేసిన సమయంలో కూడా ఆయన మల్కాజిగిరికి చేసిన అభివృద్ధి కూడా ఏమీ లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ పదవులను పొందేందుకు ప్రయత్నం చేస్తూ, వారి ఆస్తులను కూడాపెట్టుకునేందుకే ఈ పదవులను ఉపయోగించుకుంటున్నారు తప్ప ప్రజాసేవ చేసేందుకు కాదని పలువురు పేర్కొంటున్నారు. మల్లారెడ్డి కాలేజీల్లో కనీసం ఫీజులు కూడా తగ్గించిన దాఖలాలు లేవన్నారు. ఇలాంటి వారికి పదవులు, పార్టీ టికెట్ ఇచ్చే పార్టీలు కూడా వారికే మొగ్గు చూపుతూ కోట్ల రూపాయలు దండుకొని వారు ఆస్తులను కూడగట్టుకునే విధంగా ఎంకరేజ్ చేస్తారని ఆరోపణలున్నాయి. బిఆర్ఎస్‌లో ఎంతోకాలంగా పనిచేస్తున్న ఉద్యమకారులు ఉన్నప్పటికీ వారిని సైతం పార్లమెంటు నియోజకవర్గ ఇంఛార్జిగా ఏనాడు కూడా కలిసి పార్టీ అభివృద్ధిపై చర్చించని నాయకుడు నేడు మల్కాజిగిరిలో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపడం ఆశ్చర్యంగా ఉందని, ఇలాంటి నాయకుడికి టికెట్ ఇచ్చినట్లయితే ప్రజలకు న్యాయం జరగదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గణనాథులను దర్శించుకున్న కార్తికరెడ్డి



గణనాథుడికి పూజలు చేస్తున్న మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి

**తార్నాక, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాకడివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాదులను మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం వడ్డించారు. లాలాపేట్ జనప్రియ అపార్ట్‌మెంట్, సత్యనగర్, సిరిపురి కాలనీ తధితర ప్రాంతాల్లో మండపాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురి కాలనీ అధ్యక్షులు శివరామి రెడ్డి, ఉపాధ్యక్షులు నూతన్ క్రాంతి, కోషాది కారి రాము, కార్యదర్శి ఆర్. రఘు తధితరులు పాల్గొన్నారు.

# ముంపు సమస్య నివారణకు శాశ్వత చర్యలు



అధికారులతో కలిసి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునిత తదితరులు

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** మిర్జాల్‌గూడలో దశాబ్దకాలంగా నెలకొన్న ముంపు సమస్య నివారణకు శాశ్వత చర్యలు చేపట్టనున్నట్లు మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్ పేర్కొన్నారు. సోమవారం మిర్జాలగూడ బస్తీలో ఇటీవల కురిసిన వర్షాలకు వర్షం నీరు రోజుల తరబడి నిలవడంతో దుర్వాసనతో కాలనీ వాసులు అనారోగ్యాల భారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్ శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు స్పందించిన అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రామ్‌యాదవ్,డీఇ లౌక్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర, కాలనీవాసులు సత్యనారాయణ, శ్రీరాములుయాదవ్ పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే మంచిరెడ్డి



అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే మంచిరెడ్డి తదితరులు

**హయత్‌నగర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని... కోట్లాది నిధులను కేటాయించి ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్, తట్టిఅన్నారంలోని ఆయా వార్డులలో సుమారు 4.27 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు అవసరమైన మేర నిధులను కేటాయించి పనులను పూర్తి చేస్తున్నట్లు వివరించారు. మున్సిపాలిటీలో ప్రధానమైన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఇప్పటికే 6 కోట్ల రూపాయలను కేటాయించామని, అవసరమైన అదనపు నిధులను కేటాయించి త్వరలోనే పనులను పూర్తిచేస్తామన్నారు. వార్డుల వారిగా పట్టణ ప్రకృతి వనాలు, పార్కులను అభివృద్ధి పరిచి ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్నామన్నారు.మున్సిపాలిటీలో కొంతమేర వెనుకబడిన, మురికివాడలకు అదనపు నిధులను కేటాయించి సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు. అనంతరం పెద్దఅంబర్‌పేటలోని ఇందిరా గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం, గీతాచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టుమిషన్ల శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను, కుట్టుమిషన్లు అందించారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్‌ఛైర్‌ఫర్సన్ చామ సంపూర్ణా రెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సిద్దంకి కృష్ణారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బాలాపూర్ గణేషునికి యెల్మేటి పూజలు



బాలాపూర్ లడ్డూ ప్రసాదంతో యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, లడ్డూ వేలాల నిర్వహణలో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణేషుడికి టిపిసిసి కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా బాలాపూర్ గణేష్ మండపాన్ని సందర్శించిన ఆయన వినాయకునికి పూజలు జరిపారు. అనంతరం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆయనను శాలువాతో సన్మానించి ప్రత్యేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, సంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి



హరికథ కళాకారులను సన్మానిస్తున్న సంస్థ సభ్యులు



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తదితరులు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** వనస్థలిపురం శారదానగర్ కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణనాథుడిమండపంలో గణపతి నవరాత్రుల సందర్భంగా కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో చిరువోలు బంగారు లక్ష్మి భాగవతారిణిచే మారుతి చిటెకెలు హరికథా గానం నిర్వహించారు. వయోలిన్ చిలుకమర్తి ధర్మతేజ, తబల లక్ష్మీప్రసాద్‌ల సంగీత సహకారంతో అలరించారు. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాథరావు మాట్లాడుతూ మన సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని హరికథ ప్రాశస్త్యం గురించి తెలియజేసారు. అనంతరం హరికథా కళాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తంగిరాల అరుణ్‌కుమార్, రఘురామయ్య, ప్రసన్నాంజనేయులు, సత్యారెడ్డి, హరిప్రసాదరావు, రమాదేవి, అంజన తదితరులు పాల్గొన్నారు.

**ప్రశాంత్‌నగర్‌లో...** గణపతి నవరాత్రులను పురస్కరించుకొని ఎల్‌బినగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ శ్రీ కనకదుర్గా దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ సంరెడ్డి బుజంగరెడ్డి, లక్కరాజు ప్రశాంత్‌కుమార్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల పూజలందుకుంటున్న గణనాధులు



గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న మిద్దెల జితేందర్

**సైదాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ నియోజకవర్గంలోని పలు గణనాథుడి మండపాలను టిపిసి సేవాదళ్ అధ్యక్షుడు, ఎల్‌బినగర్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి మిద్దెల జితేందర్ సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, పండుగలు ప్రశాంతంగా భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని అన్నారు.

**హిందువులు సంఘటితం కావాలి: హరిగౌడ్ ...** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు హిందువులను సంఘటితం చేయడానికి తోడ ్పడుతాయని అన్నారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు పాటించాలని సూచించారు.